# త్రాచు మనిషి

గంటి రమాదేవి

ఛెంప 'ఛెళ్' మంది. కాలేజీ కారిడార్ ఆ శబ్దంతో మారు మ్రోగింది.

కొన్ని క్షణాల నిశ్శబ్దం.

డిగ్రీలో కొత్తగా చేరిన జూనియర్లు, ఎడ్మిషన్ల కోసం తిరుగుతున్న విద్యార్థులు, వాళ్ల తండ్రులు గార్డియన్‌లు, హడావిడిగా తిరుగుతున్న జవాన్లు, అంతా ఒక క్షణం స్తబ్ధులై... ఆ శబ్దం వచ్చినవైపు చూసారు.

క్లాసులో వున్న రెండో సంవత్సరం, ఆఖరి సంవత్సరం విద్యార్థులు కారిడార్ దగ్గరగా వున్న క్లాసుల్లోనుంచి బయటకు వచ్చారు.

దెబ్బ తిన్నది ప్రదీప్. బి.ఎస్‌సి మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఎర్రటి రెక్సిన్ జర్కిన్, టైటు పాంటు, ఫాలభాగం మీదకు పడుతున్న జుట్టు ఆరడుగుల పొడుగుతో ఎత్తరిగా వుంటాడు ప్రదీప్.

దెబ్బ కొట్టింది రేఖ. గుండ్రటి ముఖం, సూదైన చిన్న ముక్కు, ఎర్రటి చిన్ని నోరు, ముచ్చటైన జడ సన్నగా నాజూగ్గా వుంటుంది. నాచురంగు చీర, గులాబీరంగు జాకెట్టు, చేతిలో పుస్తకాలు స్వచ్ఛంగా స్ఫటికంలా, కాంతులీనుతూ వుంది.

ప్రదీప్ ముఖం కందగడ్డలా అయింది. తిన్న దెబ్బకన్నా జరిగిన అవమానం ఎక్కువ.

రేఖ ముఖం కూడా ఎర్రగా వుంది కోపంతో. ఆమె క్రింది పెదవి వణుకుతోంది.

"నా జోలికి వచ్చావంటే మర్యాద దక్కదు" అని రోషంగా అని టక, టక చప్పుడు చేసుకుంటూ వెళ్ళిపోయింది.

ప్రొఫెసర్ రాఘవరావు కారిడార్లో చివర్లో వున్నాడు శబ్దం వినపడే సరికి.

విసవిసా నడిచి పోతున్న రేఖను, స్థాణువులా నిలబడ్డ ప్రదీప్‌ను చూసాడు.

ప్రదీప్ దగ్గరగా వచ్చి, గంభీరంగా అన్నాడు "ప్రదీప్! సీ మీ ఇన్ మై చాంబర్."

ప్రదీప్ కొన్ని నిమిషాలకు తేరుకున్నాడు. క్లాసుకువెళ్ళి పుస్తకాలు తీసుకుని ప్రొఫెసర్ గదిలోకి వెళ్లాడు.

ప్రొఫెసర్ రాఘవరావు ఏదో వ్రాసుకుంటూ ప్రదీప్‌ను చూడగానే, ఆ పని ఆపి "క్లోజ్ ది డోర్!" అని తను వ్రాస్తున్న కాగితాలు డ్రాయరు సొరుగులో పడేసాడు.

"ఏం జరిగింది?" అడిగాడాయన.

ప్రదీప్ ముందే వూహించాడు సంజాయిషీ ఇవ్వాలని. తప్పంతా రేఖమీదకు తోసేస్తూ, చిన్న పొరబాటుకు ఆమె చాలా వయలెంటుగా రియాక్టయిందని భావాన్ని కలిగిస్తూ ఓ కథ చెప్పాడు.

"గుడ్. ఇది నన్ను నమ్మమంటావ్?"

"జరిగింది ఇదిసార్! బట్ డోన్ట్ పనిష్‌మీ."

"పనిష్ చేసినా, కాలేజీనుంచి డిబార్ చేసినా అది ప్రిన్సిపాల్ చేస్తారు. అయితే అది మీ క్లాసు ప్రొఫెసర్‌గా, ప్రత్యక్ష సాక్షిగా నారిపోర్టుమీదఆధారపడి వుంటుంది."

"సార్! యూ మస్ట్ హెల్ప్ మీ!" ప్రాధేయపూర్వకంగా అన్నాడు ప్రదీప్.

"ఆమె నీకు కావాలా?" నవ్వుతూ అడిగాడు ప్రొఫెసర్.

ప్రొఫెసర్ గొంతులో వచ్చిన మార్పుకు ఆశ్చర్యపోతూ, నిజం చెప్పాలా వద్దా అని తటపటాయిస్తున్నాడు ప్రదీప్.

రేఖ అంటే విపరీతమైన క్రేజ్‌తో పడి చచ్చిపోతున్నాడు ప్రదీప్.

రేఖ లభిస్తుందంటే, ఈ చదువును, ప్రొఫెసర్లను, డబ్బును తల్లిదండ్రుల్నీ ఆఖరికి ఈ లోకాన్ని లెక్క చెయ్యడు. కాని రేఖ తిరస్కారంతో అంతా తలక్రిందులైంది.

"చెప్పు ప్రదీప్. ఆమె నీకు కావాలా?"

"అవున్సార్!" మొహమాటపడుతూ అన్నాడు ప్రదీప్.

"గుడ్. రేఖను నీకిప్పించే పూచీ నాది... ఒక షరతుమీద."

"ఏమిటది సార్!" అనుమానంగా అడిగాడు ప్రదీప్.

"ఒక నెలరోజులు నువ్వు కాలేజీ మానేయాలి"

"మానేసి"

"మనం ఒక చోటకు వెళ్ళాలి. అక్కడ నీకు చక్కటి ట్రీట్‌మెంటు జరుగుతుంది. దానితో రేఖ నీదవుతుంది.

"మంత్రాలా?"

"కాదు"

"చేతబడా?"

"ఛ ఛ..."

"హిప్నాటిజం లాంటి"

"అలాటివి కాదు. ఇది ప్యూర్ ఫిజికల్ సైన్సు."

"ఎక్కడికి వెళ్ళాలి?"

"నల్లమలై అడవులకు"

"అడవికా?"

"అవును. అక్కడే నీకు ట్రీట్‌మెంటు ఇప్పిస్తాను. దానితో రేఖ నీదవుతుంది"

ప్రొఫెసర్ని అనుమానంగా చూసాడు ప్రదీప్. ఈయన తనని ఫూల్ చేస్తున్నాడా?

సైన్సులో అమ్మాయిల్ని వశపరుచుకునేది వున్నట్టు లేదే!

ప్రొఫెసర్ మాటలు నమ్మకం కలగలేదు. ఫిజిక్స్ బోధించే ఈయన, సైన్సు మూడో సంవత్సరం చదువుతున్న తనకు ఏదో మిస్టీరియస్ సైన్సు గురించి చెప్ప బోతున్నాడు.

"సార్! నన్ను ఆలోచించుకోనివ్వండి" అని లేచాడు ప్రదీప్.

ఆ ఆరడుగుల ఆకారాన్ని పైనుంచి క్రిందివరకు చూసి తృప్తిగా నవ్వాడు ప్రొఫెసర్.

* * *

హోటలులో భోజనంచేసి గదికి వస్తున్నాడు ప్రదీప్. రాత్రి తొమ్మిదిన్నర దాటింది. ఫస్ట్ షో సినిమా వదిలి, సెకండు షో మొదలవుతోంది.

ప్రదీప్ తన గది వున్న సందు మొదటిలోకి వచ్చాడు. చీకటిగా వుంది. నాలుగయిదు ఆకారాల నీడలు చప్పున కదిలాయి వళ్లు జలదరించింది ప్రదీప్‌కు.

అడుగు ముందుకు వేసాడు ప్రదీప్.

చటుక్కున ఆ నాలుగు నీడలు ప్రదీప్‌ను చుట్టు ముట్టాయి.

"ఒరేయ్! గాడిద కొడకా! నవ్వేనా కాలేజీలో రేఖను చెయ్యి పట్టుకున్నది?"

ఆ ప్రశ్న సమాధానం ఆశించి చేసినది కాదు. అది ప్రథమ పరిచయం సంభాషణ. ప్రోటోకాల్.

"ఏయ్! ఎవరు! ఎవరు మీరు?"

ప్రదీప్‌కు తెలుసు వాళ్ళు ఎవరో! ఎవరు పంపారో! రేఖ లవర్ కిషోర్ పంపి వుంటాడు. ఆ కిషోర్ కూడా ఎక్కడో వుండి వుంటాడు రహస్యంగా గమనిస్తూ.

అతని ఆలోచన సగంలోనే ఆగిపోయింది.

"ఫట్‌మని" అతని గూబ పగిలింది.

తలమీద 'ధన్'మని శబ్దం చేస్తూ వాళ్లలో ఒకరి

**మిట్ట మధ్యాహ్నానికి కేంపుకు చేరుకున్నారు ప్రదీప్, ప్రొఫెసర్. రెల్లు గడ్డితో కట్టిన విశాలమైన గుడిసె ఒకటి. దాని ప్రక్కనే చిన్న చిన్నవి రెండు. నాలుగెకరాల స్థలంలో చుట్టూ కంచె. ప్రొఫెసర్ గుడిసె తలుపు తట్టాడు.**

తల ప్రదీప్ తలకు గుద్దుకుంది.

గాలిలో 'వర్'న లేచిన హాకీ స్టిక్ నడుంమీద ఫెడేల్మని తగిలింది.

కడుపులో వుక్కుగుండులా పిడికిలి దెబ్బ. ప్రేగులు కదిలిపోయాయి. భరింపరాని కడుపు నొప్పి.

కాలిలో కాలువేసి క్రిందికి తోసారు. ఛాతీమీద, ముఖంమీద రకరకాల ఆయుధాలతో దెబ్బలు పడుతున్నాయి. తడితడిగా నోటిలో రక్తం— ఉప్పని రుచితో.

సైడు కాలువ దగ్గరగా వుంది ముఖం. భరించలేని దుర్వాసన.

ఎవరో ప్రదీప్ ముఖాన్ని సైడుకాలువలో బలంగా తొక్కి పట్టారు. ఊపిరాడలేదు. మురికినీరు నోటిలోకి ముక్కులోకి పోయింది.



"స్టాప్! లేకపోతే వస్తాడు" కిషోర్ గొంతు గుర్తించాడు ప్రదీప్.

"వస్తే వచ్చాడు. నీమీద కేసెవరు పెడతారు? పెద్ద పోలీసాఫీసరు కొడుకుని ముట్టుకునే ధయిర్యం ఏ పోలీసుకు వుంటుంది?" వాళ్ళలో ఒకడన్నాడు.

"అఫ్కోర్స్! ఇప్పటికిది చాలు"

* * *

ప్రదీప్ చాలాసేపు అలాగే పడివున్నాడు. తెల్లవారుతుండగా నెమ్మదిగా లేచాడు. తూలుకుంటూ గదికి వెళ్ళాడు. వళ్ళంతా శుభ్రంగా కడుక్కున్నాడు. అద్దంలో చూసుకుంటూ గాయాలకు తనే డ్రస్సింగ్ చేసుకున్నాడు.

"కిషోర్! రేఖా! మీ అంతం చూస్తాను" అని పదే పదే అనుకున్నాడు.

"మీరిద్దరూ ఇక బ్రతకరు! బ్రతకడానికి వీల్లేదు" అని గట్టిగా అరిచాడు.

తలుపుకు తాళం పెట్టి ప్రొఫెసర్ రాఘవరావు ఇంటివైపు నడిచాడు.

* * *

"గుడ్! దటీజ్ ది స్పిరిట్" ప్రొఫెసర్ అన్నాడు ప్రదీప్‌ను చూడగానే.

"మరి ఎప్పుడు వెడదాం సార్! అడవికి?" ప్రదీప్ ఆత్రంగా అడిగాడు.

"ఈ రాత్రికే. రాత్రి రెండు గంటలకు బయలుదేరి నాలుగు గంటలు ప్రయాణం తర్వాత అడవిలో ఒక పాయింటుకు చేర్తాం. ఈ నాలుగు గంటల ప్రయాణం జీపులో. అక్కడనుండి జీపు వెళ్ళడానికి దారిలేదు. కాలినడకన కారడవిలో మధ్యాహ్నం వరకు నడిస్తే— అదీ చకచకా— మనకు కావల్సిన చోటికి వెళ్తాం. అక్కడికి వెళ్ళిన తర్వాత ఒక నెలరోజులపాటు వుండాల్సి వస్తుంది."

ప్రదీప్‌కు అప్పుడున్న మానసిక స్థితిలో, కాలేజీగానీ తన బాధ్యతగాని గుర్తు రాలేదు.

"సరేసార్! రాత్రి వచ్చేస్తాను. ఏమైనా సామాను తెచ్చుకోవాలా?"

"అక్కర్లేదు"

* * *

రాత్రి రెండు గంటలకు ప్రొఫెసర్ నడుపుతున్న జీపు బయలుదేరింది. కారు చీకటిలో పట్నం ఆదమరచి నిద్రపోతూ వుంది.

నిర్మానుష్యమైన మెయిన్‌రోడ్లు దాటి హై వే ఎక్కింది జీపు.

అప్పుడప్పుడు ఒక్కో లారీ తప్ప హైవే ఖాళీగా వుంది.

అరవై మైళ్ళ స్పీడులో జీపు నాలుగు గంటలు ప్రయాణించింది. కొంత అడవిదారిలో, కొంత ఘాట్ రోడ్డులో. ఘాట్ రోడ్డులో జీపు వేగం బాగా తగ్గింది.

తెల్లవారుతుండగా జీపు స్లో అయి ఆగింది. మసక వెలుతురులో ప్రదీప్ చూసాడు.

దట్టమైన అడవి. ఆకాశాన్నంటుతున్న టేకు, మద్దిచెట్లు, అడవి తీగలతో అల్లుకుపోయి 'ట్రీ ట్రంక్స్' కనపడడం లేదు. నిద్రపోతున్న కాలనాగులాటి రోడ్డు క్రమంగా చిన్నదై కనుమరుగవుతోంది.

ప్రొఫెసర్ జీపును ఓ చెట్టు కింద ఆపి, ఆకులూ తీగలు దానిమీద సర్ది రోడ్డుమీద పోయే వాహనాల వాళ్ళకు కనపడకుండా చేసాడు.

"ప్రదీప్ నువ్వు చాలా అదృష్టవంతుడివి. ఈ ట్రీట్‌మెంటుకు ఎన్నికైన మొదటి వ్యక్తివి నీవే."

ట్రీట్‌మెంట్ అంటే ఏమిటో అంతు పట్టలేదు ప్రదీప్‌కు.

"ఈ ట్రీట్‌మెంటు అంటున్నారే!' అదేమిటి?" ప్రశ్నించాడు ప్రదీప్.

ప్రొఫెసర్ నవ్వి అన్నాడు. "ఈ అడవిలో ఒకచోట ఓ క్యాంప్ వుంది. దానిలో పరిశోధనలు చేస్తూ ప్రొఫెసర్ 'రాణా' వుంటున్నాడు. నా కన్నా చాలా సీనియర్. నాగరికతకు దూరంగా ప్రశాంతంగా వుంటుం దని కొన్నేళ్ళుగా ఇక్కడే వుంటున్నాడు."

ఎర్రటి కాలిబాటమీద నడుస్తూ, ప్రొఫెసర్‌కు సాధ్యమైనంత దగ్గరగా అతని మాటలు వింటూ నడుస్తున్నాడు ప్రదీప్.

"ట్రీట్‌మెంట్ సంగతి?" ప్రదీప్ అడిగాడు.

"వివరాలు నాకు తెలీవు. అయితే ఈ ట్రీట్‌మెంటు పూర్తయితే, నువ్వు ఎవరికీ కనపడవు. అంటే అదృశ్య శక్తి వస్తుందన్నమాట."

కాలిబాట కూడా మాయమయింది. నేలమీద ఆకులు తీగలు. కాలువేసి తీస్తువుంటే ఏవో పురుగులు జుమ్మని పైకెగురుతున్నాయి.

నేలనుంచి రెండడుగుల పైగా వ్యాపించి వున్నాయి.


ఆ ఆకులు, తీగలు ఆకాశంలో ఎదిగిపోయిన చెట్లు సూర్యకాంతి నేలమీద పడకుండా చేస్తున్నాయి.

"అదృశ్యశక్తి! అంటే తను ఎవరికీ కనపడడు. తనకి మాత్రం అందరూ కనపడతారు. ఆ శక్తితో కిషోర్‌కు కనపడకుండా చిత్రవధ చేసి చేసి, కసితీరా చంపాలి. ఆ అదృశ్య రూపంలోనే రేఖ అందాన్ని నలిపి, చిదిపి పిండిచేసి, తన కోరిక తీర్చుకొని ప్రతీకారం చెయ్యాలి" ప్రదీప్ ఆలోచనలతో నడిచి నట్టే అనిపించలేదు.

మిట్ట మధ్యాహ్నానికి కేంపుకు చేరుకున్నారు ప్రదీప్, ప్రొఫెసర్. రెల్లు గడ్డితో కట్టిన విశాలమైన గుడిసె ఒకటి. దాని ప్రక్కనే చిన్న చిన్నవి రెండు. నాలుగెకరాల స్థలంలో చుట్టూ కంచె. ప్రొఫెసర్ రాఘవరావు గుడిసె తలుపు తట్టాడు. తలుపు తీసిన రాణాను చూసి ఒక్కడుగు వెనక్కి వేసాడు.

సన్నగా కొక్కిరాయిలా వున్నాడు. చింపిరి జుట్టు, జ్యోతుల్లా వెలుగుతున్న కళ్ళు. కళ్ళ క్రింద ఉబ్బిన పొట్టలు. పిశాచిలోకంలో వాటి అధి దేవతలా వున్నాడు.

"రాణా! హి ఈజ్ ది స్పెసిమన్!" రాఘవరావు చెప్పాడు.



## పోలిక

"గుండ్రని చంద్రబింబాన్ని చూస్తుంటే నాకేం జ్ఞాపకమొస్తుందో తెల్సా మంజూ?"

"వుహూ. ఏం జ్ఞాపకమొస్తుందేంటీ?" మురిపెంగా అడిగింది.

"గీతాభవన్‌లోని మనం తిన్న 'ఇడ్లీ' గుర్తొస్తోంది మంజూ— " లొట్టలేస్తూ చెప్పాడు.

—పి.ఆర్.బద్దిగం (కరీంనగర్)

స్పెసిమన్! లేబరేటరీలల్లో పరీక్షకు తీసుకువచ్చే వస్తువు.

రాణా ప్రదీప్‌ను పరీక్షగా చూసాడు. తృప్తిగా నవ్వి అన్నాడు "కింగ్ కోబ్రా అంత పొడుగున్నాడు"

కీచుగా అరిచినట్టున్న అతని మాటే భయంకరంగా వుంది. 'కింగ్ కోబ్రాలా వున్నాడు' అన్న మాటతో వళ్ళు ఝల్లుమంది ప్రదీప్‌కు.

ప్రదీప్ తను తప్పు చేసానా అన్న అనుమానం పట్టు కుంది.

"రా ప్రదీప్! నథింగ్ టు ఫియర్!" అన్న ప్రొఫెసర్ రాఘవరావు మాటతో ఈ లోకంలోకి వచ్చాడు ప్రదీప్.

రాత్రి భోజనాల తర్వాత, రాఘవరావు అన్నాడు.

"ఇక్కడ పగలు పని వుండదు. రాత్రే అంతా. 'రాణా' రాత్రి పూట తన 'ఫాం'లో పని చేసుకుంటూ వుంటాడు.

"సార్! నాకు నిద్ర రావడంలేదు. మనమూ చూద్దాం. 'ఫాం'" ప్రదీప్ అన్నాడు.

"ఓ.కే ఇక్కడ పాములెక్కువ. గమ్ బూట్సు వేసుకుని రా బేట్రీ. వుందిగా అది తీసుకురా"


ఇద్దరూ గుడిసె బయటకు వచ్చారు. కారు చీకటి. పైన నక్షత్రాలు కనపడకుండా చెట్ల నీడలు. మిణుగురుల కాంతులే నక్షత్రాల్లా అనిపిస్తోంది. నిశాచరులైన జంతవుల వేట -దొరికిందనో లేదని కోపంతోనో వున్నట్టుండి అరుస్తున్నాయి.

ఇద్దరూ 'ఫాం'లో అడుగు పెట్టారు. కొంత దూరంలో 'రాణా' వున్న అలికిడయింది. ప్రదీప్ టార్చ్ వెలిగించాడు. అక్కడ కనపడ్డ దృశ్యం చూసి 'షాక్' తిన్నవాడిలా అయిపోయాడు.

పెద్ద ఇనుపవలతో చేసిన బోను. దానిలో కుప్పలుగా పాములు. క్రేట్స్, సైలడ్ స్నేక్స్, గ్రీన్ స్నేక్స్, వైపర్స్.

రాణా చేతిలో బతికున్న కప్పలు, ఎలుకలు, అతని గ్లోవ్సను కొరకడానికి ప్రయత్నిస్తూన్నాయి. పాములు

సినిమా





తెలుస్తాయి

"మీరు పత్రికలు చదవరు, రేడియో వినరు, టీవీ చూడరు మరి రాజకీయాలెలా తెలుస్తాయి మీకు?"

"మా వీధిలో ఆడవాళ్లంతా పంపుదగ్గర మాట్లాడుకుంటుంటే వాకిట్లో కూర్చుని వింటూంటా. అంతే"

—వై. హేమసుందరరావు
(డోర్నకల్)

ఎర్రటి తమ నోళ్లు భయంకరంగా తెరిచి రాణా చేతిలో కప్పలను, ఎలుకలను అందుకోవాలని ప్రయత్నిస్తున్నాయి.

దానిపక్కన మరో బోను. బుసలుకొట్టే త్రాచు పాములు. మృత్యువులాటి నల్లటి త్రాచులు. గోధుమ రంగు త్రాచులు. నాలుగడుగుల పొడవులేచి ఇనుపవలను తలతో కొట్టాలని ప్రయత్నిస్తూ. ఒక మూల రబ్బరులాటి పాము గుడ్డులోనుంచి చిన్న పామొకటి బయటకు వస్తోంది.

గుడ్డులో నుంచి రావడంతోనే 'బుస్' మని పడగలేపి పెద్దవాటిని తినాలని నోరు తెరుస్తోంది— ఆకలితో. ప్రదీప్‌కు చిరు చెమటలు పట్టాయి. "సార్! వెళ్ళిపోదాం" అన్నాడు. రాఘవరావు చిన్నగా నవ్వుతూ అన్నాడు. "పాములకు భయపడితే ఎలా? 'కింగ్ కోబ్రా'లని చూస్తే ఏమవుతావో"

మరో మారు 'కింగ్ కోబ్రా' ప్రస్తావన రాగానే మనస్సు చీకటి అగాధాలతో మిణుగురు పురుగు కాంతిలా ఏదో భయం ఆవహించింది ప్రదీప్‌కు. కాని అదృశ్యరూపం పొంది కిషోర్‌పై పగ తీర్చుకోవాలన్న బలమైన కోరిక ఆ భయాన్ని వెనక్కు నెట్టేసింది.

రాణా అరగంట తర్వాత వచ్చాడు. రాఘవరావుతో అన్నాడు. "రేపే ట్రీట్‌మెంటు ప్రారంభిద్దాం. ట్రీట్‌మెంటుకు కావలసినవి దొరికాయి"

ప్రదీప్‌కు అప్పుడే నిద్ర పడుతుండగా రాఘవరావు లేపాడు. ట్రీట్‌మెంటుకు ముందు, నీ ఎంట్రెల్స్' క్లీన్‌గా వుండాలి. ఈ మందుతాగు అని గ్లాసులో ఏదో ఇచ్చాడు ప్రదీప్‌కు. అది త్రాగేముందు అనుమానంగా అడిగాడు.

"ప్రొఫెసర్! నేను మళ్ళీ మామూలుగా అవుతానా? ఎప్పటికీ అదృశ్యంగానే వుంటానా?"

రాఘవరావు నవ్వి అన్నాడు "అవుతావు"

* * *

తెల్లవారింది. రాణా, ప్రొఫెసర్ రాఘవరావు బయటకు వెళ్ళారు. ప్రదీప్‌కు వళ్ళంతా బరువుగా వుంది. మంచంమీద నుండి కదలలేక పోయాడు. కాళ్ళు చేతులకు బండరాళ్ళు కట్టినట్టు బరువుగ వున్నాయి.

రాఘరావు బయటనుంచి వస్తూనే అడిగాడు.

"ప్రదీప్? ఎలా వుంది?"

"కదలలేక పోతున్నా! 'ఇమ్మొబైల్' అయిపోయాను.

"గుడ్ అంటే ట్రీట్‌మెంటు క్విక్ రిజల్ట్సు ఇస్తుందన్న మాట"

రాణా వెనకనే వచ్చాడు. ఆరంగుళాల సిరంజిలో పసుపు పచ్చని ద్రవం వుంది. అది తీసుకువచ్చాడు.

ఆ ఇంజక్షన్ ప్రదీప్‌కు ఇచ్చాడు.

బాగా నిద్రపట్టింది ప్రదీప్‌కు.

తెలివివచ్చేసరికి అర్ధరాత్రయింది. శరీరం బరువుగా వుంది. లేవబోయాడు. కాళ్ళూ, చేతులూ పని చెయ్యడంలేదు. మళ్ళీ కొంతసేపటికి నిద్రపోయాడు.

చురుక్కుమన్న బాధలో కళ్ళు తెరిచాడు ప్రదీప్. తన ముఖంలో ముఖంపెట్టి చూస్తున్న రాణా, రాఘవ రావులు కనుపించారు.

"సార్! నిన్న ఎక్కడికెళ్ళారు?" అడిగాడు ప్రదీప్!

"నిన్నకాదు డియర్! వారం రోజులయింది నువ్వు నన్ను చూసి. ఆకలేస్తోందా?"

అవునని తల తిప్పాడు ప్రదీప్.

రాఘవరావు ఒక ప్లేటులో అన్నం, కూరలు తెచ్చిపెట్టాడు. ప్రదీప్ విషం మింగినట్టు ఒక ముద్ద తిని ఉమ్మేసాడు. రాణా చేతిలో బ్రతికున్న కప్ప విచిత్రంగా ప్రదీప్‌కేసి చూస్తోంది. అది ప్రదీప్‌ను చూసి భయపడుతున్నట్టు 'బెక బెక'మని అరుస్తూ తప్పించుకోవాలని చూస్తోంది. ప్రదీప్ కళ్ళు మెరిసాయి. రాణా మెల్లిగా ఆ కప్పను ప్రదీప్ నోటిదగ్గరకు తీసుకు వచ్చాడు.

నోరు తెరిచి దాన్ని అందుకుని ఆవురావురని నమిలేసాడు ప్రదీప్.

"గుడ్. ప్రదీప్ ఇంకో వారం రోజులు. నీ అదృశ్య రూపం వచ్చేస్తుంది. ఈ కప్పను తిన్నట్టే నువ్వు కిషోర్‌ని తినేయచ్చు" రాఘవరావు మాటలకు తృప్తిగా నవ్వుకున్నాడు ప్రదీప్.

తను బ్రతికున్న కప్పను తిన్నానన్న ఆలోచనే రాలేదు ప్రదీప్‌కు.

రాణా మరోమారు ఇంజక్షన్ ఇచ్చాడు. ప్రదీప్ గాఢ సుషుప్తిలోకి జారుకున్నాడు.

రాఘవరావు నవ్వుతూ రాణాను చూసి అన్నాడు.

"నా ప్రయోగం ఫస్ట్ టైమే సక్సెస్" అయింది. రాణా గొంతు కీచుమని అరిచింది. "కింగ్ కోబ్రాను కేపిటివిటీలో వుంచితే అవి చనిపోతాయి. మనిషికన్నా తెలివితేటలు కింగ్ కోబ్రాకున్న విషాన్ని కలిపి 'త్రాచు మనిషి'ని తయారుచేయాలన్న నా ప్రయత్నం మీవల్ల ఫలించింది. ఆరడుగుల మనిషి పాముకుండే క్రౌర్యం వున్న మనిషిని సంపాదించి నాకిచ్చా రు అందుకు కృతజ్ఞతలు"

"ప్రదీప్‌కు మనిషికుండే మామూలు తెలివితేటలు, మన కమాండ్సను..."

రాఘవరావు మాటలు ఆపేసి ప్రదీప్ కదలడం చూసి. ఆశ్చర్యంగానూ అనుమానంగా ప్రదీప్ కప్పుకున్న దుప్పటిని చూసాడు.

దగ్గరగా వెళ్ళి దుప్పటి తొలగించి చూసాడు.

ప్రదీప్ శరీరంలో కాళ్ళూ చేతులూ లేవు. అన్నీ కలిసి పోయాయి. శరీరం నిగనిగలాడుతోంది. పొలుసు—పొలుసులుగా అది పాము శరీరం.

రాఘవరావు భయంతో వెనక్కు తగ్గాడు.

"రాణా! ప్రదీప్ పాముగా మారిపోయాడు"

"ఆశ్చర్యం ఎందుకు? మనకు ముందే తెలుసుగా"

* * *

ప్రదీప్‌కు తెలివి వచ్చింది. రాణా ఎదురుగా వున్నాడు.

"ప్రదీప్! నీకు అదృశ్యరూపం వచ్చేసింది."


"హిస్. హిస్. హిస్. హిస్ (మరి నేను వెళ్ళవచ్చా)

"నీ అంతట నీవు వెళ్ళలేవు. రాఘవరావు నిన్ను తీసుకెళ్తారు. నీ పగ తీరిన తర్వాత తిరిగి వచ్చెయ్యి."

ప్రదీప్ కప్పుకున్న దుప్పటి తొలగించాడు రాఘవ రావు.

"ఇదేమిటే? నా కాళ్ళేవి? చేతులు? ఇదేమిటి

సంగతి



పాములా?" ప్రదీప్ ఏడుస్తూ అరిచాడు.

"ఏడవకు. నీ పగ తీరగానే మామూలుగా చేస్తాం" రాణా అభయం ఇచ్చాడు.

* * *

రాఘవరావు జీపులో ప్రదీప్‌ను తీసుకొచ్చాడు, పెద్ద వెదురు బుట్టలో పెట్టి.

ప్రదీప్ సంభాషణ రాణాకు, రాఘవరావుకు మాత్రమే అర్థమవుతుంది. మిగిలిన వారికి పాము 'బుస్సు' మన్నట్టు శబ్దాలు వినిపిస్తాయి.

ఆ రాత్రి.

"ప్రదీప్! నిన్ను కిషోర్ ఇంటిదగ్గర వదిలిపెడతాను. నీ పని ముగించుకుని వచ్చేయి. నిన్నెవరయినా చూస్తే పాము వచ్చిందని చంపేస్తారు" రాఘవరావు ప్రదీప్‌తో అన్నాడు.

"సరే సార్! మరి రేఖ సంగతి?"

"తియ్యటి అనుభవం కోసం ఎందుకాత్రుత? అది రేపు"

రాఘవరావు జీపులో ప్రదీప్‌ను తీసుకెళ్ళాడు. గోడమీదనుంచి ప్రాకుతూ కిషోర్ బెడ్‌రూంలో ప్రవేశించాడు ప్రదీప్. ప్రశాంతంగా పడుకున్న కిషర్‌ను చూడగానే 'బస్' అని లేచి కసిగా అతని శరీరమంతా కరిచాడు ప్రదీప్.

దిగ్భ్రాంతితో, ఆశ్చర్యంతోను, షాక్‌తోను, కిషోర్ నురగలు కక్కుతూ నేల కొరిగాడు.

మర్నాడు.

ప్రదీప్ రేఖ గదిలో ప్రవేశించాడు. ఆమె అందాన్ని చూసి ఆవేశం తెచ్చుకున్నాడు. మెల్లిగా ప్రాకుతూ ఆమె మెత్తని శరీరాన్ని ఆప్యాయంగా చుట్టేసుకున్నాడు. రేఖకు మెలకువ వచ్చింది. వణికిపోతూ 'పాము పాము' అని అరిచింది.

"ఇంకా నీ తిరస్కారం పోలేదా? ముండా! చావు" అని కసితీరా కరిచాడు ప్రదీప్.

కొన్ని నిమిషాల్లో రేఖ శరీరం నేలకూలింది.

ప్రదీప్‌ను మళ్ళీ బుట్టలో పెట్టాడు రాఘవరావు. అడవిలోవున్న 'రాణా' కాంపుకు తీసుకువెళ్ళాడు. రాణాను చూస్తూనే ప్రదీప్ అన్నాడు.

"నన్ను మళ్ళీ మామూలు మనిషిని చెయ్యండి?"

పగలబడి నవ్వాడు. రాఘవరావు వంతపాట పాడాడు.

"నిప్పుతో ఒక వస్తువుని కాల్చి బూడిద చెయ్యవచ్చు. బూడిదను తీసుకువచ్చి వస్తువుగా మార్చడం ఆ భగవంతుడు కూడా చెయ్యలేడు."

ప్రదీప్ కోపంగా బుస కొట్టాడు.

"మోసం!"

"తీరని ఆశ వున్న వాళ్ళే మోసపోతారు— నీ కసివల్ల మోసపోయి మా ప్రయోగానికి వప్పుకున్నావు"

ఆరడుగుల ఎత్తున కెరటంలా లేచి కాటు వేయబోయాడు ప్రదీప్.

రాణా వడుపుగా ప్రదీప్ తల క్రింద పట్టుకుని ఇనుపవల వున్న బోనులో వేసి తలుపు మూసి తాళం వేసాడు.

"ఇకనుంచి నువ్వు మా బందీవి. తప్పించుకుపోతే అడవిలో ఏ గద్దో చంపేస్తుంది. ఊరిలో జనం చంపేస్తారు. మేం పెట్టేది తింటూ, మేం చెప్పింది చేస్తూ హాయిగా వుండు"

రాణా వికటంగా నవ్వుతూ అన్నాడు . రాఘవరావు ఆ నవ్వుతో తన నవ్వు శృతి కలిపాడు.

ప్రదీప్ పట్టరాని ఆగ్రహంతో ఇనుప వలవున్న బోనుకేసి తలకొట్టుకుంటున్నాడు.

ప్రదీప్ ఎక్కడున్నాడో వాళ్ళింట్లో ఎవ్వరికీ తెలీదు. ఇంకా వెదుకుతూనే వున్నారు.

(ఇంగ్లీషు సినిమా చూసింతర్వాత) *



శ్రోత

"రాత్రి కచ్చేరిచేసి తిరిగొస్తుంటే ఎవరో దొంగెధవ నా మెడపట్టుకున్నాడు—" శాంభవి అంది స్నేహితురాలితో.

"అతడు దొంగ అయ్యుండడు. నీ కచేరి విన్న శ్రోతేమో!?" అనుమానాన్ని వ్యక్తం చేసింది.

—కాట్రగడ్డ కోలపల్లి (వెల్లూరు)

